# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 19-05-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ – సీఆర్డీఏ అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు సమావేశమైయ్యారు.**
2. **మత్స్య సంపద అభివృద్ధి కోసం కృత్రిమ ఆవాస కేంద్రాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధ్యాన్యమిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు తెలిపారు.**
3. **జలవనరుల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం 344 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.**
4. **మహిళలు, బాలికల భద్రతే పోలీసు శాఖ తొలి ప్రాధాన్యత అని రాష్ట్ర డీజీపీ హరీష్ గుప్తా వెల్లడించారు.**
5. **రాష్ట్రంలోని నంద్యాల జిల్లాలో ఈ ఉదయం జరిగిన రహదారి ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు.**

==========================

రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ – సీఆర్డీఏ అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు సమావేశమైయ్యారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశంలో రాజధానిలో చేపట్టే వివిధ పనులపై టెండర్లను ఆమోదించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అనంతరం వివిధ కీలక ప్రాజెక్టులకు సంబంధించి అనుమతులు, పనులు, పెట్టుబడులపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌తో పాటు ఉన్నతాధికారులతో చర్చిస్తారు.

--------------------------

జలవనరుల శాఖ పనుల నిర్వహణ, మరమ్మత్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 344 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. విజయవాడలో జలవనరుల శాఖ అధికారులతో మంత్రి ఈ రోజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూడు, గుర్రపుడెక్క, పూడికతీత వంటి అత్యవసర పనులు కోసం కాలయాపన లేకుండా, 7 రోజుల్లోనే పూర్తయ్యేలా షార్ట్ టెండర్లు పిలవనున్నామని తెలిపారు.

--------------------------

మహిళలు, బాలికల భద్రతే పోలీసు శాఖ తొలి ప్రాధాన్యత అని రాష్ట్ర డీజీపీ హరీష్ గుప్తా తెలిపారు.

విజయవాడలో ఆయన ఈ రోజు మాట్లాడుతూ, మహిళల భద్రతకు రాష్ట్ర వ్యాప్తంగా 164 శక్తి బృందాలను ఏర్పాటు చేశామన్నారు. 'శక్తి మొబైల్ యాప్' ను 1 కోటి 52 లక్షల మంది డౌన్లోడ్ చేసుకున్నారని, హిందీ, ఆంగ్ల భాషల్లోనూ ఈ యాప్' అందుబాటులో ఉంటుందని చెప్పారు. మహిళలపై తరచూ నేరాలు జరిగే 900 హాట్ స్పాట్స్‌లను గుర్తించామని, ఆధునిక సాంకేతికత ద్వారా నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

---------------------------

భారత్ ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా నిరూపితమైందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం సోమసుందరపాలెంలోకళాకారులు రూపొందించిన భరతమాత, ఛత్రపతి శివాజీ, వీర జవాన్ మురళీ నాయక్ విగ్రహాల్ని ఆయన నిన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,

వాయిస్..20 సెకన్లు

---------------------------

రాష్ట్రంలోని నంద్యాల జిల్లాలో ఈ ఉదయం జరిగిన రహదారి ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. జిల్లాలోని ప్యాపిలి మండలం పోదొడ్డి వద్ద కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రాణాలు కోల్పోగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిని కర్ణాటకలోని తుమకూరుకు చెందినవారిగా గుర్తించామని తెలిపారు.

మరోవైపు ఈ రోడ్డు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. బాధితులకు అవసరమైన సహాయం అందించాలని మంత్రి ఆదేశించారు.

---------------------------

ఆపరేషన్ సిందూర్ విజయానికి మద్దతుగా, భారత సైనికుల పరాక్రమానికి దేశం గౌరవ వందనాలను తెలుపుతోంది. సాయుధ దళాలకు సంఘీభావంగా, ఆకాశవాణి వార్తా విభాగం ప్రత్యేక కథనాన్ని అందిస్తోంది. ఇందులో భాగంగా శ్రీలంకలో 'ఆపరేషన్ పవన్' సమయంలో అసాధారణ ధైర్యసాహసాలను ప్రదర్శించిన మేజర్ రామస్వామి పరమేశ్వరన్ గురించి ఈ రోజు తెలుసుకుందాం.

వాయిస్ ..40 సెకన్లు

---------------------------

ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నేడు జరుపుకుంటున్నాం. 1913 మే 1వ తేదీన నెల్లూరులో జన్మించిన ఆయన కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారు. ప్రజా ప్రతినిధులుగా ఉంటూ నిరాడంబరతతో కూడి ఆదర్శ జీవితం గడిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ ఆయన పాల్గొన్నారు. పార్లమెంటు సభ్యులుగా పనిచేసిన సమయంలో ఆయన సైకిల్‌పై పార్లమెంటుకు వెళ్తూ అనేక మంది రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడిగా నిలిచారు. పుచ్చలపల్లి సుందరయ్య 1985 మే 19వ తేదీన కన్నుమూశారు.

---------------------------

మత్స్య సంపద అభివృద్ధి కోసం కృత్రిమ ఆవాస కేంద్రాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధ్యాన్యమిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు తెలిపారు. కేరళ ప్రభుత్వంతో రాష్ట్ర మత్స్యశాఖ చేసిన ఒప్పందం మేరకు విశాఖపట్నంలోని జాలరి ఎండాడలో సముద్రంలో ఏర్పాటు చేసిన కృత్రిమ దిబ్బలను మంత్రి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్ 24 సెకన్లు

---------------------------

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తూర్పుగోదావరి నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు మండలంలోని శింగవరం గ్రామంలో రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను మంత్రి నిన్న పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,

వాయిస్ ..30 సెకన్లు

---------------------------

రాష్ట్రానికి ఈనెల 21వ తేదీన పెంపుడు కుంకీ ఏనుగులను అందజేస్తామని కర్ణాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే తెలిపారు. బెంగళూరులో పాత్రికేయులతో మాట్లాడుతూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ కు ఏనుగులను అప్పగిస్తారని తెలియజేశారు. గతంలో జరిగిన ఒప్పందం మేరకు ఏనుగులను అందజేస్తున్నట్లు వివరించారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలలో పంటలు, ప్రజలపై దాడి చేసే మదపుటేనుగులను నియంత్రించేందుకు ఈ కుంకి ఏనుగులు సహాయపడతాయని తెలిపారు.

---------------------------

రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ–శాప్ చైర్మన్ రవికుమార్ నాయుడు తెలిపారు. చిత్తూరులో నిర్వహించిన పదవ సబ్ జూనియర్స్ అంతర్ జిల్లా అండర్ – 13 బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు –2025 ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా కోటా కింద, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల నిర్వహణ కోసం ఏడాదికి 30 వేల రూపాయలను మంజూరు చేస్తామని తెలిపారు.

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎల్. నారాయణ ఆకాశవాణి విజయవాడ కేంద్ర ప్రాంతీయ వార్తావిభాగానికి తెలియజేస్తూ......

.....వాయిస్....23 సెకన్లు...

=====================